# గ్రీన్ సిగ్నల్

- శ్యామ్ ప్రసాద్

(గ్రాఫిక్స్: భాస్కర్)

ట్రైన్ నెంబరు 7008. హైదరాబాద్ నుంచి విశాఖపట్టణం వెళ్ళే గోదావరి ఎక్స్‌ప్రెస్ నాల్గవ నంబరు ప్లాట్ ఫారం నుంచి కదలడానికి సిద్ధంగా వుంది.... అంటూ అనౌన్స్‌మెంట్ వినిపించడంతో అప్పుడే ప్లాట్‌ఫారం చేరుకున్న వనజ లేడీస్ కంపార్ట్‌మెంట్ వైపు వడివడిగా అడుగులు వేస్తున్నది.



ఇంతలోనే ట్రైన్ కదలడంతో లేడీస్ కంపార్ట్‌మెంట్ చేరుకోవడం కష్టమని భావించుకుంది. జనరల్ బోగీలోనైనా ఎక్కుదామని గబగబా చేతిలో బ్యాగ్ డోర్ లోపలకు వేసి డోర్ వద్ద వున్న ప్రయాణికుని చేతి ఊతంతో ఎలా ట్రైన్ ఎక్కగలిగిందీ ఊహించుకుంటేనే వనజకు శీతాకాలంలో కూడా చిరుచెమటలు పట్టాయి. జనరల్ బోగీలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా వుండడంతో మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ సింగిల్ సీట్ పక్కన కొద్దిగా జాగా వుండడంతో అక్కడ నిలబడింది. బ్యాగ్ పైన పెట్టి కర్చీఫ్‌తో చెమటను తుడుచుకుంటూ సింగిల్ సీట్లో కూర్చున్నది ఎవరా అని దృష్టి అటు వైపు మరల్చింది.

## యాక్షన్ క్వీన్ 'వైజయంతి'

హీరోయిన్ విజయశాంతి టాక్సీ డ్రైవర్‌గా నటిస్తున్న శ్రీహర్ష ఫిలింస్ 'వైజయంతి' చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. ఇది నవరస భరితమైన కథ. కథ తొలిసారి వినగానే మంచి కమర్షియల్ సబ్జెక్టు అనిపించి ఒప్పుకున్నానంటోంది విజయశాంతి. అన్నట్టు దర్శకుడు కె.ఎస్.నాగేశ్వర రావుకు ఇది తొలి చిత్రం.



లైట్‌గా మాసిన గడ్డం, రేగిన జుట్టుతో వాక్‌మెన్ పెట్టుకుని అదో లోకంలో వున్న యువకుడిని చూసి పైట గాలి తగిలినా పక్కకు కూడా చూడకపోవడంతో స్వతహాగా అందగత్తె అయిన వనజ అహం కొద్దిగా దెబ్బతిన్నట్టయింది. జర్నీలో బోర్ కొడుతుందని కొనుక్కొచ్చిన కొత్త వీక్లీ తీసి తనకిష్టమైన ఫీచర్స్ ముందుగా తిరగేసింది. ఆ తరువాత ఏదో కథ కనిపించడంతో చదవడం మొదలుపెట్టింది. ''కిక్కిరిసిన బస్‌లో ప్రయాణిస్తున్న ఓ యువతిని దాదాపుగా ఆక్రమించినట్టుగా ఓ పోకిరీ వ్యవహారం ... ఆమె అసహనం. ఇంతలో లేడీ కండక్టర్ టిక్కెట్ ... టిక్కెట్ ... అంటూ పద్మవ్యూహంలోకి దూసుకు రావడం'' తరువాత ఏం జరుగుతుందోనని ఆసక్తిగా చదవబోతుండగా ... ఇంతలో గూడెం వచ్చింది .. గూడెం వచ్చిందంటూ నలుగురు పోకిరీలు తనను రాసుకుంటూ వెళ్ళారు. కథలో ఆ యువతి ఫీలింగ్స్ ఎలా వున్నాయోగాని వనజ మాత్రం రిజర్వేషన్ లేకుండా ససేమిరా ట్రైన్‌లో జర్నీ చేయకూడదని అప్పటికప్పుడు కఠిన నిర్ణయం తీసుకుంది.

ఆ సమయంలోనే ఎక్స్‌క్యూజ్‌మీ ... అంటూ తననే ఉద్దేశించి అనడంతో చిరాకుగా సింగిల్ సీటు వైపు చూసింది వనజ. ''చాలా సేపట్నుంచి నిలబడే వున్నారు. ఎంతసేపని నిలబడతారు. కొంచెం సేపు సేదతీరండి..'' అంటూ తన నుంచి సమాధానం రాకముందే ఆ యువకుడు సీట్లోంచి లేచాడు. వీక్లీ చదువుతుంటే ఎంతసేపు నిలబడిందీ తెలియకపోయినా ఇంతకు ముందే పోకిరీల తీరుకు వ్యథ చెందిన వనజ ఆ అవకాశం మరో ఆవారాలకు ఇవ్వకూడదని ... థాంక్యూ అంటూ తక్కున సీట్లో కూర్చుంది. ఫరవాలేదే ... సీటిచ్చాడు అని మనసులో అనుకుంటూ వనజ ఓరకన్నుతో ఆ యువకుని వైపు చూసింది. ఇదేమీ పట్టనట్టు వాక్‌మెన్‌లో క్యాసెట్ మార్చుకుంటూ పాటలు వినడంలో లీనమై వున్నాడు. మంచి హైటే ... ఆరడుగులకు రెండంగుళాలు తక్కువ వుంటాడేమో .. చక్కటి పర్సనాలిటీ, షేవింగ్ చేస్తే సినిమా హీరోలకు ఏమాత్రం తీసిపోడు. తానేమన్నా తక్కువతిందా, కాలేజీలో సౌందర్యా ... సౌందర్యా అంటూ ఎంతో మంది తన వెంట పడేవాళ్ళు.

ఇంత అందగత్తెనే ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బహుశా ఈయనగార్కి ఏ అతిలోక సుందరో తారసపడితే గాని చూపులు కలపడేమో ... అన్న సందేహం కలిగింది వనజకు. ఏమిటీ ఆయన గురించి ఇంతగా ఆలోచిస్తున్నానెందుకు? అయినా కొంచెం సేపు సేదతీరండి అని నొక్కి మరీ చెప్పాడు, అంటే ఆయన సీటు మళ్ళీ ఆయనకు ఇచ్చేయాలి గాబోలు అనుకుంటూ మధ్యలో ఆపేసిన కథను చదవడం మొదలుపెట్టింది.

పుస్తకం ఆసాంతం అక్షరం పొల్లుపోకుండా తిరగేసింది. అంతలోనే, వామ్మో ... ఆయన కొంచెం సేపు కూర్చోమని సీటిస్తే పూర్తిగా అతుక్కుపోతే బాగుండదని, ఏమండీ ... ఏమండీ .. అంటూ మూడుసార్లు పిలిస్తేగాని ఆ యువకుడు వనజ వైపు చూడలేదు. రెండు గంటల నుంచి నిలబడే ఉన్నారు. నేను కొంచెం సేపు నిలబడతాను అంటూ వనజ లేచింది. ఏమనుకున్నాడో ఏమో ... వెంటనే సీట్లో కూర్చున్నాడు. పుస్తకమంతా చదివేశాను, ఇక ఇప్పుడేమి చేయాలబ్బా అనుకుంటుండగా ఎక్స్‌క్యూజ్‌మీ అన్నమాట మళ్ళీ వినపడింది. ''బోర్ ఫీలవుతున్నట్టుగా వున్నారు. కొంచెంసేపు వాక్‌మెన్ తీసుకోండంటూ'' తన నుంచి సమాధానం రాకుండానే చేతిలో పెట్టేశాడు. తను కూడా వద్దని చెప్పకుండా వాక్‌మెన్ పెట్టుకుంది వనజ. తన చేతిలో వున్న వీక్లీ ఆయన తీసుకుని పుస్తకంలో మునిగిపోయాడు.

''తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు ... కదిలాయి మదిలోన ఎన్నెన్నో కలలు. అతనికి నీవు నచ్చావో లేదో .. ఆ శుభగడియ

వచ్చేనో లేదో ...'' శ్రీవారికి ప్రేమలేఖలోని లవ్‌సాంగ్స్ వాక్‌మెన్‌లో వినిపిస్తుండడంతో అప్రయత్నంగా వనజ చూపులు అతని వైపుకు మళ్ళాయి. అదే రేగిన జుట్టు, అదే మాసిన గడ్డం ... అయినా జగదేక వీరునిలా కనిపించాడు వనజకు. ఆయన మాత్రం ఇవేమీ పట్టనట్టుగా వీక్లీలో నిమగ్నమైపోయాడు.

తెలతెలవారుతున్నది. ట్రైన్ అనకాపల్లి వచ్చినట్టు వుంది. కాఫీ .. టీ, కాఫీ .. టీ అంటూ కేకలు వినపడడంతో ఆయన రెండు కాఫీ తీసుకుని సీట్లోంచి నిలబడి ఓ గ్లాసు ఆమెకిస్తూ కూర్చుని రిలాక్స్ అవండి అనడంతో, ఈ హఠాత్ పరిణామానికి కొద్ది క్షణాలకు తేరుకుని ... మర్యాదస్తుడే అనుకుని వనజ కూర్చుంటూ ... మీరు కూడా కూర్చోండి అడ్జస్టవుదాం అంటూ ప్లేస్ ఇచ్చింది. ఆయన కూడా ఒదిగి కూర్చుని కాఫీ సిప్ చేస్తున్నాడు. తనను కనీసం తాకకుండా కూర్చున్న ఆయన పట్ల మనసులోనే అభినందనలు తెలిపింది వనజ. అనకాపల్లి స్టేషన్‌నుంచి ట్రైన్ బయలుదేరింది. తనను పరిచయం చేసుకుంటూ 'నా పేరు వనజ. విజయవాడలో ఏడాది క్రితం గవర్నమెంట్ జాబ్ వచ్చింది. నేటివ్ ప్లేస్ వైజాగ్. ఇంట్లో ఫంక్షన్ వుంటే అర్జంటుగా వెళ్ళవలసి రిజర్వేషన్ లేకుండానే ప్రయాణం చేయవలసి వచ్చింది. మీ కోఆపరేషన్ వల్ల జర్నీలో ఇబ్బందులు తప్పాయి' అంటూ ముగించింది. అందుకు ప్రతిగా 'నా పేరు వినయ్. హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ఎ.ఎస్.ఓ జాబ్. మాది కూడా వైజాగే. మా ఇంట్లో కూడా ఫంక్షన్ వుందని ఫోన్ చేస్తే సడెన్‌గా వెళ్ళవలసి వచ్చింది. విజయవాడ వరకు జర్నీ బోర్ కొట్టినా, అక్కడి నుంచి మీకు తెలిసిందేగా' అంటూ ముగించాడు. పేరుకు తగ్గట్టుగా వినయం, మంచి సంప్రదాయం గల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబోలు ... మనసులో అనుకుంది వనజ. మంచి స్నేహితులుగా ఇరువురూ పిచ్చాపాటీ మాట్లాడుకుంటుండగానే వైజాగ్ వచ్చేసింది. స్టేషన్ బయటకు వచ్చి వుంటానండీ ... అంటూ వినయ్, వనజలు పరస్పరం సెలవు తీసుకుని ఆటోల్లో వెళ్ళిపోయారు.

ఏమ్మా ... ప్రయాణంలో బాగా అలసట చెందినట్టున్నావ్ .. స్నానం చేసి టిఫిన్ తిని రెస్టు తీసుకోమ్మా. సాయంత్రం పెళ్ళి వాళ్ళు వస్తున్నారని చెప్పారు వనజ తాతగారు. ఏంటి తాతయ్యా, పెళ్ళి వాళ్ళొంటున్నారు, ఏంటి హడావిడి అంది వనజ. మొన్న ఫంక్షన్‌లో కలిశారమ్మా - మంచి సంప్రదాయం గల కుటుంబం. అబ్బాయిది హైదరాబాద్‌లో ఉద్యోగం. మాకు అన్నీ నచ్చాయమ్మా. నీవు ఒప్పుకుంటే మూడు ముళ్ళు వేయించేస్తాం. అందుకే నిన్ను అర్జంటుగా పిలిపించానమ్మా అసలు విషయం చెప్పారు. మంచి సంబంధం కాకుంటే తనదాకా తీసుకు రారన్నది వనజ నమ్మకం. తలారా స్నానం చేసి అమ్మ పెట్టిన టిఫిన్ తిని న్యూస్ పేపరు చూస్తూ నిద్రలోకి జారుకుంటుండగా జర్నీలో కలిసిన వినయ్ గుర్తొచ్చాడు. మంచి జాబ్, చక్కటి పర్సనాలిటీ. వినయ్‌లాంటి వ్యక్తి లక్షణాలు తనక్కాబోయే వారిలో వుండాలనుకుంటుండగా కళ్ళు మూతలు పడ్డాయి.

పెళ్ళి వాళ్ళు వచ్చేస్తున్నారు. అమ్మాయిని రెడీ చేయండంటూ వనజ తాతగారు తొందరపెడుతున్నారు. ఇంతలోనే వాళ్ళు వచ్చేశారు. అబ్బాయి, తల్లిదండ్రులు, సోదరి మొత్తం నలుగురు సింపుల్‌గా వచ్చారు. వాళ్ళను ఇంట్లోకి తోడ్కొని వెళ్ళి కుశలప్రశ్నలు అడిగి, త్వరగా అమ్మాయిని తీసుకు రండంటూ పెద్దగా పిలిచారు వనజ తాత గారు. తమ్ముడూ ... అమ్మాయి నాకు నచ్చింది. ఒక్కసారి చూడు అంటూ అక్కయ్య చెప్పడంతో అమ్మాయి వంక చూడబోయాడు. వనజ, అబ్బాయి ఒకేసారి చూపులు కలపడంతో మీరా ... అంటూ ఇద్దరూ ఆశ్చర్యపోయారు.

ఇంతకు ముందే మీరు ఒకరికొకరు తెలుసా అంటూ పెద్ద వాళ్ళు సందేహం వెలిబుచ్చారు. ఇద్దరం కలిసే ప్రయాణం చేసి ఇక్కడకు వచ్చామని అసలు విషయం చెప్పారు. ఒకరిపై ఒకరికి తెలియకుండానే ప్రయాణంలో మనసుపడడం, పెళ్ళి చూపుల్లో యాదృచ్ఛికంగా కలుసుకోవడం వనజ, వినయ్‌లకు వింతగా తోచింది. ఇరువురి నుంచి 'గ్రీన్ సిగ్నల్' లభించడంతో పెద్ద వాళ్ళు తొందర్లో మంచి ముహూర్తం చూడండని పంతులుగార్ని అడుగుతుండగా వినయ్, వనజల ముఖాల్లో పెళ్ళి కళ స్పష్టంగా కనిపించింది.



## శ్రీహరి డాన్స్

కొందరిని చూస్తే డ్యూయెట్లకు, డాన్సులకు పనికి రారేమోనని అనిపిస్తుంది మన దర్శకులకి. ఇంతదాకా శ్రీహరి ఏ చిత్రంలోనూ డాన్సు చేయ లేదు. 'దేవా', 'గణపతి' వగైరా చిత్రాల్లో అతనికి దక్కింది ఒక్క పాట (సిన్మా కోటి చొప్పున) మాత్రమే. ఐతే బాలాజీ ప్రసాద్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రంలో శ్రీహరికి నాలుగు పాటలున్నాయి. తాజాగా 'అయోధ్య రామయ్య' చిత్రంలో శ్రీహరి నృత్య దర్శకుడు లారెన్స్‌తో కలిసి డాన్సు చేస్తాట్ట. అన్నట్టు ఈ చిత్రం మొదటి పేరు 'కరీంనగర్ యాదిరెడ్డి.'

